విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఆగస్టు 2023

బాలన్న మృతి తీరనిలోటు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర- పత్తికొండ : తుగ్గలి మండలం, రాంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు బాలన్న మృతి పార్టీకి తీరని లోటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పేర్కొన్నారు. బాలన్న గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్ లు రాంపల్లి కి చేరుకొని బాలన్న మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ కామ్రేడ్ బాలన్న రాంపల్లిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గ్రామంలో నెలకొన్న సమస్యల పై అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఆయన మృతి సిపిఐ కి తీరని లోటు అని, బాలన్న ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పున రుద్దించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం వెంటనే పునరుద్ధరించాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ధర్నా చౌక్ వద్ద ఫ్యాప్టో జిల్లా చైర్మెన్ గోకారి అధ్యక్షతన 12గంటలు సామూహిక నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రం లో ఉన్న లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసిపాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని,ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేసే జి.ఓ 117ను వెంటనే రద్దు చేయాలని, ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ కె.ప్రకాష్ రావు, రాష్ట్రకార్య వర్గ సభ్యులు జి.హృదయ రాజు జిల్లా చైర్మన్ ఎస్. గోకారి సెక్రెటరీ జనరల్ జి. తిమ్మప్ప లు ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో యూటీఎఫ్ రాష్ట్ర సహధ్యక్షుడు సురేష్ కుమార్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఏళ్ళప్ప, జయరాజు,ఎస్టీయూ రాష్ట్ర అదనపు కార్య దర్శి సి.నాగరాజు,రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె జనార్ధన్ ,ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంగన్న, నాగరాజు, హెచ్ఎంఏ జిల్లా ప్రదాన కార్యదర్శి నారాయణ , ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్. ఇస్మాయిల్ ,మరియా ఆనందం ,ఏపీపీటీఏ రాష్ట్ర కార్యదర్శి మధుసుదన రెడ్డి ,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సేవా నాయక్ ,రాజా సాగర్ ,డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షుడు కృష్ణ, బీటీఏ రాష్ట్ర కార్యదర్శి మాదన్న,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్ సుధాకర్,ఏపీసీపీఎస్ఈఏ జిల్లా గౌరవ అధ్యక్షుడు లింగా రెడ్డి తది తరులు పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో గల్లీ గల్లీ న మేము అధికారంలోకి వస్తే ఒక వారంలోపే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు, ఉద్యోగులకు సంబంధించిన డి.ఏ లను పెండింగ్లో పెట్టమన్నారు. ప్రభుత్వం ఏర్పడి ప్రస్తుతానికి

నాలుగు సంవత్సరాలు పైబడినప్పటికీ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయలేదన్నారు. ఆనాడు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు ఇప్పుడు తీరా ఓ పి ఎస్ సాధ్యం కాదు అని జీపీఎస్ ను అమలు చేస్తామన్నడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికలలో ఎటువంటి హామీలు ఇవ్వకుండా , ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చకుండా, రాజస్థాన్ ,చత్తీస్ఘడ్ జార్కండ్ ,పంజాబ్ ,హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలలో సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశలో ఉన్నారన్నారు. అక్కడ సాధ్యమైనటువంటిది ఈ రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రాథమిక విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసేటటువంటి జీవో నంబర్ 117 వలన ఈ సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ గణనీయంగా తగ్గిపోయిందని బడుగు బలహీన మైనారిటీ వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమయ్యారని తెలిపారు.జి.ఓ.117 ను వెంటనే రద్దుచేయాలని అన్నారు. ఫ్యాప్టో నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పాఠశాల విద్యా శాఖ కార్యాలయమును ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర,జిల్లా ,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

18న జాబ్ మేళా

విశాలాంధ్ర - పత్తికొండ: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి, జేకెసి కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యచంద్ర లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా ఆల్ సెక్,స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. టాటా ఆల్ సెక్ కంపెనీ వారు ఎంపిక చేసుకునే అభ్యర్థులకు ఏదైనా డిగ్రీ విద్యార్హత ఉండాలని, ఎంపికైన వారికి నెలకు 17 వేల రూపాయలు వేతనం ఉంటుందని, అలాగే స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ కంపెనీ వారు ఎంపిక చేసుకునే అభ్యర్థులకు ఇంటర్, డిగ్రీ,డిప్లమో అర్హత ఉండాలని, వీరికి నెలకు 16 వేల రూపాయలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు జాబ్ మేళ ప్రక్రియ ప్రారంభమవుతుందని నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల తో హాజరు కావాలన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : 18నుంచి 30 సంవత్సరాల లోపు యువతకు తెలుగు డిటిపి, టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.శనివారం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీల సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 14వ తేదీ లోపు ఆసక్తి గలవారు తమ పేర్లను వెంకటరమణ కాలనీ నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. వివరాలకు 9396861308కు సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్ సభ్యులు లయన్ గోవర్ధనగిరి, లయన్ చిన్నస్వామి ,లయన్ రాయపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

గుమ్మం ముందు కార్మిక శాఖ మంత్రి

విశాలాంధ్ర - హోలహర్వి : మండల పరిధిలో అర్ధగిరి గ్రామంలో

గడపగడప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు గుమ్మనూరు జయరామ్ ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రజలకు మేలు చేయాలని బడుగు బలహీన వర్గాలకు నవరత్న పథకాలు ప్రవేశపెట్టినారు. ఈ పథకాలు కుల మత భేదాలకు ఏ పార్టీ వర్గమునకు బెదమ్ము లేకుండా అందరికీ పథకాలు అందజేయాలని దృఢసంకల్పంతో ప్రజలకి అంకితమైన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమానికి గుమ్మనూరు నారాయణస్వామి, తాసిల్దార్ మల్లికార్జున్ ,ఎంపీడీవో ఆంటోనీ,సర్పంచ్ హరి గురునాథరెడ్డి,భీమప్ప చౌదరి, సీనప్ప ,చంద్రకాంత్ రెడ్డి ,జడ్పిటిసి ,లింగప్ప ,బందోబస్తు సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు, హోలహర్వి ఎస్సై నాగేంద్ర, ఏఎస్ఐ ఇంద్రుడు ,కానిస్టేబుల్ గోవర్ధన్ ,వారి సిబ్బంది సచివాలయం ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ ప్రభుత్వ ధ్యేయమని

పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి అన్నారు.శనివారం మండల పరిధిలోని ఆలంకొండ గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి జగన్ అన్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరిస్తూ అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదని వారిని అడిగి తెలుసుకున్నారు.ఇంకా అర్హులైన వారు ఉంటే సంక్షేమ ఫలాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ,మండల కన్వీనర్ వెంకటరాముడు, సుదర్శన్ ఆచారి, సుంకిరెడ్డి, ధనుంజయ,బిల్లా వెంకటేష్, మల్లికార్జున మండల అధికారులు, వివిధ గ్రామాల కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి నా దేశం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని తెర్నేకల్

గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నా భూమి నా దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి కోసం శిలాఫల ప్రాణాలు అర్పించిన అమరవీరులను పేరుపేరునా వారి త్యాగాలను స్మరించారు. ఈకార్యక్రమం లో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపసర్పంచ్ భర్త బెల్ ఈరన్న, సచివాలయం కన్వీనర్ వాల్మీకి రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి తలారి రాముడు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మధు, వేజ్ సీకర్స్ మరియు, వైసిపి నాయుకులు లింగన్న, యేసేపు, బాషా, యువ నాయకులు పులి నరేష్ మరియు,విద్యార్థిని విద్యార్థులతో మొక్కలు నాటించి వాటి ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ చరిత్ర అజరామరమైనది

జిల్లా వ్యాప్తంగా ఘనంగా 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ చరిత్ర అజరామనని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు కొనియాడారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కర్నూలు సీపీఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని మాజీ జాతీయ అధ్యక్షుడు పి.మురళీధర్ ఆవిష్కరించారు. ఆఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మునెప్ప, నాగరాజు, శ్రీనివాసులు, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డిలు కేకు కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహా నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936ఆగస్టు 12న ఆవిర్భవించి ఆరోజు నుంచి అలుపెరుగని పోరాటం నిర్వహించి, పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి పోరాటాన్ని ముందుండి నడిపిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ మాత్రమేనన్నారు. దేశంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని వారు స్పష్టంచేశారు.పరాయి పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు నేటి పాలకుల విధానాల వల్ల కార్పొరేట్ వ్యక్తులకు అందుతున్నాయన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యారంగంలో సంస్కరణల పేరుతో జాతీయ విద్యావిధానం ఎన్ఈపి విద్యను కాషాయీకరణ చేసేందుకు కుట్ర జరుగుతోందని, మతాలు, ప్రాంతాల మధ్య ఘర్షణలు పెడుతున్నారని విమర్శించారు. యూనివర్సిటీ ల స్వయం ప్రతిపత్తిని తగ్గించి అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, విమానాశ్రయం,ఓడరేవులు, గ్యాస్,స్టీల్ ప్లాంట్లకు ఆధాని,అంబానీలకు అప్పగించేందుకు వ్యతిరేకంగా,రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోదీ ప్రభుత్వం కుట్రకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజనులు దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కాపాడాలంటే సంఘటితంగా ఉద్యమించాలని కోరారు.మణిపూర్ లాంటి అకృత్యాలు ఇంకా జరుగుతున్నాయంటే ఈ దేశ ప్రధాని సిగ్గుతో తల దించుకోవాలని,దేశం మొత్తం ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం అమలు చేసి విద్యారంగాన్ని కాషాయికరణ చేసేందుకు పరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ తిరోగమనం దిశలో నడుస్తుందని,అందులో భాగంగా వైద్య విద్యను మొత్తం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం తహ తహలాడుతోందని, అమ్మఒడి, విద్యాదీవెన,వసతిదీవెన నిధులను సక్రమంగా మంజూరు చేయకుండా వాటికి రకరకాల కొర్రీలు పెట్టి వేధిస్తోందని వారు అన్నారు. అందుకే విద్యార్థులు అందరూ మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కర్నూలు నగరంలోని బాలికల వసతి గృహంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రాయలసీమ యూనివర్సిటీలో జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ లు జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మరియు జిల్లా ఉపాధ్యక్షుడు శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చంటి,మునిస్వామి, అశోక్,మాబు, రాజశేఖర్, ప్రజాసంఘాల నాయకులు మహేష్,అంజి,బీసన్న,యాడ్స్ మేనేజర్నాగరాజు,బాబయ్య,రాము పాల్గొన్నారు.

గంజాయి మత్తులో కర్నూలు నగరం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టులో పోలీసులు దాడులు నిర్వహించి 22 కేజీల గంజాయిని,42 మంది అరెస్టుచేసిందంటే జిల్లాలో పెద్దఎత్తున గంజాయి దందా నడుస్తుందో అర్థం అవుతుందని ఎమ్మెల్సీ, టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు విమర్శించారు. శనివారం ఆయన టీడీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా హిందూపురంకు చెందిన కర్నూలు నగరంలో మకాం వేసి తన స్నేహితుడు మనోహర్ ద్వారా ఈ గంజాయి దందా నడుపుతున్నాడని తెలుసుకున్న పోలీసులు జగన్నాథగట్టులో గంజాయి స్వీకరిస్తున్న 42 మందిని ,22 కేజీల గంజాయి,25 గ్రాముల మత్తుమందు, కారును స్వాదీనం చేసుకున్నారంటే గంజాయి ఎస్థాయిలో నడుస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. విశాఖ కేంద్రం నుండి కర్నూలు, కర్నూలు నుండి బెంగుళూరుకు గంజాయిని ముఠా సరఫరా చేస్తుందన్నారు.ఈ ఏడాది మార్చిలో నంద్యాలలో 8 మంది అరెస్టుచేసి వారి వద్ద నుండి 20కేజీ గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీసులు, జూన్ మాసంలో బండి ఆత్మకూరు మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఒక మహిళను అరెస్టుచేశారన్నారు. ఇదే మాసంలో ఆత్మకూరు పట్టణంలో 19.50 కేజీల గంజా యిని స్వాదీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టుచేసినట్లు ఆయన తెలిపారు.విద్యార్థులన,యువజనులను లక్ష్యంగా చేసుకొని గంజాయి ముఠా విక్రయాలు జరుపుతుందన్నారు. సిగరేట్లో గంజాయి నింపుకొని ఉపయోగిస్తున్నారన్నారు.నగర శివారులోని పంచలింగాల చెక్పోస్టు బలహీనంగా ఉండటం వలన ఎద్దేశ్చగా గంజాయి నగరంకు చేరుతుందన్నారు. విద్యార్థులు, యువజనులకు జాబ్క్యాలెండర్ విడుదలచేయడం, పరిశ్రమలు స్థాపించడం,ఉపాధి చూపడటం లాంటి కార్యక్రమాలు చేయకుండా గంజాయికి బానిసలు చేసి విద్యార్థుల, యువజనల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటమాడు తుందని విమర్శించారు.రాష్ట్రంలోజగన్మోహన్రెడ్డి ప్రభుత్వంనుఇంటికి సాగనంపితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

ఇండోర్ స్టేడియం మంజూరు చేయండి

విశాలాంధ్ర -హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ని కలిసిన హొళగుంద యువ నాయకులు వినతి పత్రాన్ని శనివారం సమర్పించారు.ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హొళగుంద మండలంలో నీయువకులు క్రికెట్,కబడ్డీ,చెస్,,వాలీబాల్,షాట్ పుట్ ఇతర ఆట పోటీలలో రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళి సరైన శిక్షణ లేక పోవడం వలన రాష్ట్ర స్థాయి వరకు వెళ్లిన యువకులు నిరాశతో వెనక్కి తిరిగి రావడం జరుగుతుందని ఎల్లార్తి అర్జున్ అన్నారు. అందువల్లదేశంలో ఎంతో పతిష్టాత్మక అయినటువంటి ఆటలలో యువకులు ముందుకు సాగి మన రాష్ట్రానికి పేరును తీసుకుని రావడానికి రాష్ట్ర క్రీడలు యువజన సర్వీస్ శాఖ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిసలహా సహాకారం ఎంతో అవసరం ఉందన్నారు. మండలంలో సర్వే నెంబర్ 361 ప్రభుత్వ స్థలం 14 ఎకరాలు ఉందని ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఇండోర్ స్టేడియంను

మంజూరు చేసి మన హొళగుంద మండలంలో వున్న యువకులకు న్యాయం చేయాలనీ వినతి పత్రం ద్వారా కోరుతూ హొళగుంద మండల యువ నాయకులు తిక్కస్వామి,రమేష్,మహేష్, బసవ,మధు తదితర యువ నాయకులు పాల్గొన్నారు. అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఖచ్చితంగా హొళగుంద మండలానికి ఇండోర్ స్టేడియంను మంజూరు చేయుటకు నావంతుగా కృషి చేస్తాననీ హామి ఇచ్చారని పేర్కొన్నారు.

మొక్కలు కాపాడడం అందరి బాధ్యత

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మొక్కలను కాపాడడం అందరి బాధ్యతగా తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తంరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని హనుమాపురం, ముచ్చి గిరి గ్రామాల్లో నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచులు పూజారి ఇందిర, ఈరన్న, హనుమంతు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లని, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు సకాలంలో వర్షాలు కురవడానికి దోహదం చేస్తాయని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భవనాల వద్ద 75 మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం అందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజేంద్రరెడ్డి, జాము మూకన్న, చంద్రశేఖర్, నాగప్ప, డీలరు ఈరన్న, ఏపీఓ రామన్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన చాకలి ఈరన్న,మంచాల సంజీవప్ప,మహబూబ్ బాషా, రంగస్వామి అనే నలుగురు వ్యక్తులు భీమరాయస్వామి గుడి ముందు పేకాట ఆడుతున్నా రన్న సమాచారం మేరకు శనివారం ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు.వారి వద్దనుండి 4,050 రూపాయలు, 52 పేక ముక్కలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా వేడుకలు

విశాలాంధ్ర - ఆస్పరి : 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను

పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక నారాయణ ప్రైమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేశ్ ఆచారి ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా హర్ ఘర్ తిరంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 150 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో వందలాదిమంది విద్యార్థులు పాఠశాల నుండి బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్ తో పాటు ప్రధాన వీధుల గుండా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీప్తి, సతీష్ కుమార్, ఈశ్వర్, అంజి, బాలు, గాయత్రి, రేష్మ,అంజినమ్మ,శ్రీదేవి,పద్మావతి,గంగమ్మ, సంజన్న, నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి నా దేశం

విశాలాంధ్ర -వెల్దుర్తి : మండల పరిధిలోని గోవర్ధనగిరి జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం ఏపీవో రాజు నాయక్ రామ త్ ప్రధానోపాధ్యాయుడు జమ్ములన్న ఆధ్వర్యంలో ఘనంగా నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరులకు శాంతి చేకూరుస్తూ నినాదాలు చేయించారు. అనంతరం విద్యార్థులచే చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సోషలిజాన్ని ముందుకు తీసుకెళ్లాలి

- వినయ్ విశ్వం పిలుపు
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థులు శాస్త్రీయ విధానాలను అలవర్చుకోవాలని, సోషలిజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వినయ్ విశ్వం ఉద్బోధించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య 88వ వ్యవస్థాపక దినోత్సవాలు శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. విజయవాడ దాసరి భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో వినయ్ విశ్వం మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో విద్యార్థి సంఘం కీలకపాత్ర పోషించిందన్నారు. విద్యను కాషాయీకరణ చేయటం, శాస్త్రీయ ఆలోచనలు చేయకుండా తిరోగమనంలోకి విద్యార్థి లోకాన్ని నెడుతున్న పాలకులకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ స్ఫూర్తితో యువత తమ సమస్య పరిష్కారానికి పోరాడాలని సూచించారు. పిల్లలు చదువుకోవటానికి అవకాశాలు కల్పించాలని, చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. చదువు కోసం పోరాడు..చదువుతూ పోరాడు అనే నినాదంతో విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ ఉద్యమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. నూతన విద్యా విధానంపై ఉద్యమిద్దామన్నారు. తొలుత ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర మాజీ కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆవిష్కరించారు. శంకర్ మాట్లాడుతూ నూతన విద్యావిధానం పేరుతో చరిత్రను కేంద్రం తిరగరాస్తోందని విమర్శించారు. గాంధీ చరిత్రను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి మతోన్మాదులైన వీర సావర్కర్, హెడ్గేవాల్ చరిత్రలు రాస్తున్నారన్నారు. తొలి ప్రధాని నెహ్రూ చేతులు మీదుగా ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ జరిగిందని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అధ్యక్షులు చంద్రనాయక్ అభ్యుదయ గీతాలు ఆలపించి విద్యార్థుల్లో ఉత్సాహం రేకెత్తించారు. వేడుకల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో: గుంటూరులోని టీజేపీఎస్ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. హిందూ కళాశాల వద్ద జరిగిన వేడకల్లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు పాల్గొన్నారు. ఏసీ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ మహిళా కన్వీనర్, ఐఏఎల్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కుమారినంద జెండా ఎగురవేశారు.

ప్రకాశం జిల్లాలో: ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో 50శాతం సీట్లు అమ్మకానికి పెట్టి విద్యా వ్యవస్థకు తూట్లు పొడిచిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు సయ్యద్ మమమ్మద్ కైఫ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

న్యాయం జరిగే వరకు పోరాడదాం

ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మచిలీపట్నం: అగ్రిగోల్డ్ బాధితుల కష్టాలు తొమ్మిదేళ్లయినా తీరలేదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. అసోసియేషన్, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల అధ్వర్యంలో ఈశ్వర్ రెసిడెన్షియల్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. అనంతరం ముప్పాళ్ల మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు చెప్పే మాటలను అధికారంలోకి వచ్చిన తరువాత నిలబెట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ అంశాన్ని ప్రతి కేబినెట్ సమావేశంలో చర్చించే వారన్నారు. తెలంగాణ హైకోర్టులో వారం వారం అగ్రిగోల్డ్ సమస్యపై విచారణ జరిగిన విషయాన్ని ముప్పాళ్ల గుర్తు చేశారు. తాము ఆమరణ దీక్ష చేస్తే... దిగి వచ్చిన ప్రభుత్వం ప్రతి నెలా రూ.300 కోట్ల చొప్పున ఇస్తామని చెప్పి...అమలు చేయలేకపోయిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 19 లక్షల మందికి పైగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల సమయంలో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీతో 98 శాతం మంది ఓట్లు వేశారని చెప్పారు. రూ.20 వేల లోపు ఉన్న బాధితులకు రూ.1183 కోట్లు కేటాయించి వారంలోనే జమ చేస్తానని నాడు జగన్ హామీ ఇచ్చారన్నారు. అయితే రూ.20వేల లోపు బాధితులకు పూర్తిగా న్యాయం జరగలేదన్నారు. ఆపై ఉన్న వారికి కూడా ఆరు నెలల వడ్డీతో సహా చెల్లిస్తామన్నారని గుర్తుచేశారు. అయితే నాలుగేళ్లు గడిచినా జగన్ ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణం న్యాయం చేయకపోతే రానున్న రోజుల్లో నిరసన గళాలు మరింత పెరుగుతాయని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముప్పాళ్ల వెంట సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.గగన్ ఉన్నారు.

నా సస్పెన్షన్‌పై త్వరలో కోర్టుకు...

లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి

న్యూఢిల్లీ: వివిధ అవాంఛనీయ సాధనాలను ఆశ్రయించడం ద్వారా విపక్షాల గొంతును నొక్కడానికి బీజేపీ ఉద్దేశపూర్వకంగా రూపకల్పన చేస్తోందని లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి శనివారం ఆరోపించారు. దిగువ సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఒక రోజు తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభ నుంచి తన సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా తాను సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని, ఈ విషయంలో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చౌదరి తెలిపారు. తన సస్పెన్షన్‌ను అధికార పార్టీ 'తిరోగమన చర్య'గా పేర్కొంటూ, 'నన్ను ఉరి తీశారు. ఆ తర్వాత నేను విచారణను ఎదుర్కోవలసి ఉంటుంది' అనే 'విచిత్ర' పరిస్థితిలో తనను ఉంచారని అన్నారు. తనతో సహా నలుగురు ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం గురించి అడిగిన ప్రశ్నకు చౌదరి ఇది కొత్త దృగ్విషయమని అన్నారు. విపక్షాల గొంతు నొక్కేందుకు అధికార పక్షం ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నిందని, అవి నాపై ప్రయోగించకూడదని అన్నారు. 'అయితే సభాధ్యక్ష స్థానానికి సంబంధించి అన్ని గౌరవాలతో, నేను ఆ అధ్యక్ష స్థానం దిశను వ్యతిరేకించలేనని చెప్పాలి. కానీ ఈ రకమైన పరిస్థితిని కోర్టు ద్వారా పరిష్కరించవచ్చని నేను కనుగొంటే, నేను కూడా ప్రయత్నించవచ్చు' అని పశ్చిమ బెంగాల్‌లోని బహరంపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్న అధిర్ తెలిపారు. సుప్రీం కోర్టును ఆశ్రయించాలా వద్దా అనే అంశంపై సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. 'నేను త్వరలో కోర్టును ఆశ్రయిస్తాను' అని చౌదరి చెప్పారు.

మోదీ కొనసాగితే కష్టాలే

- కార్మికవర్గం సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే మార్గం
- ఏఐటీయూసీ విశాఖ జిల్లా 13వ మహాసభలో ఓబులేసు

విశాలాంధ్ర-విశాఖ: వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి ప్రజలు మరిన్ని కష్టాలు ఎదుర్కోవలసి వస్తుందని, అందువల్ల దేశ్ కీ బచావో-మోదీ హటావో నినాదంతో పది కేంద్ర కార్మిక సంఘాలు, 450 స్వతంత్ర ఫెడరేషన్లు, 650 రైతు సంఘాలు ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు చెప్పారు. ఏఐటీయూసీ విశాఖ జిల్లా 13వ మహాసభల సందర్భంగా సరస్వతీ పార్కు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. జిల్లా 13వ మహాసభ సూచికగా 13 ఏఐటీయూసీ జెండాలను చేతబూనిన కార్మికులు ప్రదర్శన అగ్రభాగాన నిలబడ్డారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఓబులేసు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం సంక్షోభంలోకి వెళ్లిందని విమర్శించారు. 14 మంది ప్రధానులు రూ.55 లక్షల కోట్ల అప్పులు చేస్తే మోదీ ఒక్కరే రూ.155 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని రుణ భారత్‌గా మార్చారని దుయ్యబట్టారు. గత ప్రధానులు దేశంలో 360 ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తే, మోదీ హయాంలో వాటిని అమ్మడమే తప్ప కొత్తగా ఒక్కటి కూడా ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. దేశ పరిస్థితి ఇలా ఉంటే, ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని, ప్రపంచానికి భారత్ విశ్వ గురువు అని అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో ఉంటే ఆకలి సూచీలో 123వ స్థానంలో ఎందుకుందని నిలదీశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ఒక్కొకటిగా విక్రయిస్తున్న మోదీ కన్ను విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పడిందని, దీన్ని రక్షించుకునేందుకు కార్మికులు తీవ్ర పోరాటం చేస్తున్నా కనీస స్పందన లేదని, అమ్మేస్తాం, లేదంటే మూసేస్తాం అని చెప్పటం దారుణమని అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో దేశంలోని వ్యవస్థలను మోదీ భ్రష్టు పట్టించారని, ఆయన ఎక్కువకాలం అధికారంలో కొనసాగితే దేశం అస్తవ్యస్తమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు మోదీ జపం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ కేసుల నుంచి తప్పించుకోవడానికి మోదీ జపం చేస్తుండగా... చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు జగన్‌ని ఎలా ఇంటికి పంపాలా అని ఆలోచిస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీయడం లేదని, వారికి ఇతర సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. మోదీ పాలనలో అదానీ, అంబానీకే మేలు జరుగుతోందని, సామాన్యులు కష్టాలు ఎదుర్కొంటున్నారని, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని, రైతులకు గిట్టుబాటు ధర లేదని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కార్మికుల వలసలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రైల్వేలో 2.40 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా ప్రమాదాలను నివారిస్తామని, రైల్వేలను అభివృద్ధి చేస్తామని ఎలా చెబుతారని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.40 కోట్ల పోర్టు హ్యాండ్లింగ్ చార్జీల బకాయి చెల్లించాల్సి ఉందంటూ దానికి 20 రెట్లు విలువైన కోకింగ్ కోల్‌తో వచ్చిన నౌకలను అదానీ గంగవరం పోర్టు సముద్రంలోనే నిలిపివేసిందని తెలిపారు. గంగవరం పోర్టు ఏర్పాటు కోసం 1,200 ఎకరాలను విశాఖ స్టీల్ ప్లాంట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పరం కావలసిన గంగవరం పోర్టును అదానీకి అక్రమంగా అమ్మేశారని విమర్శించారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు నూతన కనీస వేతనాల జీవోను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతోందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి చేయకుండా విక్రయిస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే కార్మిక వర్గం మరింతగా నష్టపోతుందన్నారు. ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖను ప్రధాని మోదీ లాజిస్టిక్ బిజినెస్ సెంటర్‌గా పేర్కొన్నారని, ఆరు లైన్ల రహదారికి శంకుస్థాపన చేశారని, లాజిస్టిక్ బిజినెస్ కేంద్రంగా విశాఖ నుంచి ఖనిజాలను పెద్ద ఎత్తున ఎగుమతి చేసేందుకు కేంద్రం యోచిస్తోందని, అదే జరిగితే విశాఖకు బూడిద తప్ప ఏమీ మిగలదన్నారు. గంగవరం పోర్టు కాలుష్యంతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పార్లమెంటు సభ్యులు నోరెత్తడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్, బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దంటూ కేంద్రానికి లేఖ రాసే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీహెచ్ మసేన్ మాట్లాడుతూ విశాఖ పోర్టులో బెర్తును తీసుకున్న అదానీ యాజమాన్యం ఏడాది పాటు నడిపి వదిలేసిందని, దానికోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చేసిన రుణాన్ని చెల్లించబోమని చెబుతున్నారని వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కోకింగ్ కోల్ దిగుమతి చేసేందుకు అదానీ గంగవరం పోర్టుకు వచ్చిన రెండు నౌకలను సముద్రంలోనే ఆపేసి స్టీల్ ప్లాంట్‌కు తీవ్ర నష్టం కలగజేస్తున్నారని, స్టీల్ ప్లాంట్ నష్టపోతే దాన్ని కొట్టేయాలన్న కుట్ర దీని వెనుక దాగి ఉందని విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పడాల రమణ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తోందని విమర్శించారు. కార్మిక సంఘాలను భయపెట్టి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. స్కీమ్ వర్కర్ల కుటుంబాలు పూట గడవని స్థితిలో ఉన్నాయని అన్నారు. ఈ సభలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎం.మన్మధరావు, అదనపు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావు, ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, కె.సత్యాంజనేయ, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

కోనేరు భూకమిటీ సిఫార్సులు అమలు చేయాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

విశాలాంధ్ర-విజయవాడ: కోనేరు రంగారావు భూకమిటీ సిఫార్సులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా 23వ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈడ్పుగల్లులో శనివారం జరిగిన ఈ మహాసభకు అధ్యక్షత వర్గంగా మేరుగు విజయకుమార్, కంచర్ల ప్రభుకుమారి, నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి లేని ప్రతి వ్యవసాయ కార్మికునికి ఒక హెక్టారు భూమి పంపిణీ చేయటానికి కావలసినంత ప్రభుత్వ భూమి ఉందని, వెంటనే కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. భూమి కోసం పేదలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేవని, తక్షణం వసతులు కల్పించి గృహ నిర్మాణం కోసం లబ్ధిదారులకు సిమెంట్, ఇసుక ఉచితంగా సరఫరా చేసి రూ.5 లక్షల రుణాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం సాధించిన విజయంలో భాగంగానే సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సభలో సీపీఐ కృష్ణాజిల్లా సమితి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, రైతు నాయకులు సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్దు రత్నకుమారి ప్రసంగించారు. తొలుత ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్య మండలి నాయకులు ఆర్.పిచ్చయ్య చైతన్య గీతాలు ఆలపించారు. సీపీఐ పెనమలూరు నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం పెనమలూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు మత్రి ముత్యాలు బీకేఎంయూ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఘంటాల ఆదిశేషు, దగాని సంగీతరావు, వంగపండు, గద్దర్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా 23వ మహాసభ 25 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన కమిటీ ఏర్పడింది.

మణిపూర్ అత్యాచార బాధితులకు సంఘీభావంగా

పంజాబ్‌లో మహిళల భారీ ర్యాలీలు

మొహాలి: మణిపూర్‌లో అల్లర్లు, హింస, మహిళలపై ఆకృత్యాలకు నిరసనగా ఈశాన్య రాష్ట్రంలోని అత్యాచార బాధితులకు సంఘీభావంగా పంజాబ్‌లో మహిళల భారీ ర్యాలీలు జరిగాయి. దోషులను ఉపేక్షించరాదని, కఠిన శిక్షలను అమలు చేయాలని, గిరిజనుల హక్కులను పరిరక్షించాలని, అటవీ సంరక్షణ (సవరణ) చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకో వాలని ప్రదర్శనకారులు డిమాండ్ చేశారు. కేంద్ర-రాష్ట్ర డబుల్ ఇంజిన్ 'బీజేపీ' ప్రభుత్వాలే మణిపూర్‌లో హింసకు బాధ్యులని దుయ్యబట్టారు. కేవలం మణిపూర్, పంజాబ్ కోసమే కాదు యావత్ దేశ మహిళామణుల తరపున గొంతెత్తుతున్నట్లు వెల్లడించారు. ఉన్నావో, హత్రాస్, కథువా తరహా ఘటనలతో మహిళలపై అత్యాచారాల గురించి తమ ఆలోచన ఏమిటో బీజేపీ నేతలు బహిర్గతం చేశారని గుర్తుచేశారు. దళితులు, మైనారిటీలు, గిరిజనులు, మహిళలకు హిందుత్వ సిద్ధాంతంలో స్థానం లేదని, 2024 ఎన్నికల్లో లబ్ధి కోసమే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ మతరాజకీయా లకు తెరతీశారని స్త్రీ జాగృతి మంచ్, పంజాబ్ నేత అమన్ డియోల్ ఆరోపించారు. ఇదిలావుంటే సంగ్రూర్, పాటియాలా, మాలర్‌కోట్ల, మొహాలి, బర్నాలా, లూథియానా, మాన్సా, భటిండా, మొగా, ఫరీద్‌కోట్, జలంధర్, ఫత్తేఘర్ సాహిబ్‌లో మణిపూర్‌కు మద్దతుగా భారీ ప్రదర్శనలు కొన్ని వారాలుగా జరుగుతున్నాయి. సామాజిక సంఘాలు, విద్యార్థులు, కళా కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. 100కుపైగా ర్యాలీలు ఇప్పటికే జరిగాయి. మణిపూర్ ప్రజలు, మహిళల వెతలను వర్ణిస్తూ ఇంటింటి ప్రచారాన్ని పంజాబ్ లోక్‌మంచ్ చేపట్టింది. వీధి సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. గతంలో తెచ్చిన నాలుగు నల్ల సాగు చట్టాల మాదిరిగా మణిపూర్‌లో గిరిజనల అడవులు, భూములను లాక్కొనేలా చట్టాలను తెస్తున్నారని, గిరిజనుల భూములను బడా కార్పొరేట్లకు దారాదత్తం చేయాలని, సామాన్యులను దోచుకునేలా వారికి ద్వారాలు తెరవాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా మహిళల ర్యాలీలు పంజాబ్‌వ్యాప్తంగా పెద్దఎత్తున సాగుతున్నాయి. అంబ్ సాహిబ్ గురుద్వారా వద్దకు 20 జిల్లాల నుంచి మహిళలు చేరుకొని చండీగఢ్‌లోని గవర్నర్ భవనం వరకు మార్చ్ నిర్వహించారు. అయితే బురైల్ జైల్ వద్ద వారిని నిలువరించడంతో గవర్నర్‌కు ఏడీసీకి వినతిపత్రాన్ని సమర్పించారు. దోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలి, అటవీ సంరక్షణ (సవరణ) చట్టం, 2023ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 6న బీకేయూ (ఏక్తా-ఉగ్రాహన్) నేతృత్వ ర్యాలీలో 25వేల మంది పాల్గొని మణిపూర్ బాధితులకు సంఘీభావాన్ని ప్రకటించారు.

ఆదివాసీలతో రాహుల్ నృత్యం

కోయంబత్తూర్: పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించిన తరువాత తొలిసారి తన నియోజకవర్గం వాయనాడులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించారు. ఈ క్రమంలో ఆయన వాయనాడు వెళ్లే ముందు కోయంబత్తూరు, ఊటిలో ఆగారు. కోయంబత్తూరు ఎయిర్‌పోర్ట్‌లో రాహుల్‌కు ఘనస్వాగతం లభించింది. ఊటిలో తోడా ఆదివాసీ తెగలతో మమేకమయ్యారు. వాళ్లతో సరదాగా గడిపారు. ఆటపాటలతో రాహుల్‌కు స్థానికులు స్వాగతం పలికారు. ఓ పాపను ప్రేమగా ఎత్తుకున్నారు రాహుల్‌గాంధీ. ఆదివాసీ మహిళలతో కలిసి వారి సంప్రదాయ వస్త్రధారణలో డ్యాన్స్ చేశారు. అక్కడున్న వారంతా ప్రోత్సహించారు. తనపై 100 సార్లు అనర్హత వేటు వేసినప్పటికి వాయనాడ్ ప్రజల నుంచి దూరం చేయలేరని రాహుల్ చెప్పారు. ంణిపూర్‌లో భారతమాతను హత్య చేసిన బీజేపీ నేతలు జాతీయవాదులు కాదని విమర్శించారు. కుటుంబాలను విడదీయడమే బీజేపీకి అలవాటని విమర్శించారు.

శ్రీనగర్‌లో మిగ్-29 మోహరింపు

శ్రీనగర్: గాల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ సరిహద్దుల్లో గస్తీని ముమ్మరం చేయడంపై భారత్ దృష్టి పెట్టింది. ఇదే క్రమంలో తాజాగా శ్రీనగర్ ఎయిర్ బేస్ వద్ద అప్‌గ్రేడ్ చేసిన మిగ్-29 ఫైటర్ స్క్వాడ్రన్‌ను మోహరించింది. ట్రైడెంట్ స్క్వాడ్రన్‌ను డిఫెండర్స్ ఆఫ్ ది నార్త్ అని పిలువనున్నారు. ఇది శ్రీనగర్ ఎయిర్ బేస్‌లోని మిగ్-21 స్క్వాడ్రన్ స్థానంలో ఉంది. శ్రీనగర్ కాశ్మీర్ లోయ మధ్యలో ఉంది. ఇది మైదాన ప్రాంతాల కంటే అత్యధిక ఎత్తులో ఉంటుంది. సరిహద్దుకు సమీపంలో ఉన్నందున ఎక్కువగా ప్రతిస్పందించే విమానాన్ని ఉంచడం వ్యూహాత్మకంగా మంచిది. మెరుగైన ఏవియానిక్స్, దీర్ఘ-శ్రేణి క్షిపణులతో అమర్చబడి ఉంది. మిగ్-29 ఈ ప్రమాణాలన్నింటినీ నెరవేరుస్తుంది. దీని కారణంగా రెండు వైపులా శత్రువులను ఎదుర్కోగలమని వైమానిక దళ పైలట్ స్క్వాడ్రన్ లీడర్ విపుల్ శర్మ తెలిపారు. పబ్లిక్ అథారిటీ ద్వారా మిలిటరీకి అందించిన సంక్షోభ సముపార్జన సామర్థ్యాలను ఉపయోగించి ఘోరమైన ఆయుధాలతో దాడి చేయడంలో ఇవి ప్రావీణ్యం కలిగి ఉన్నాయి. వివాద సమయాల్లో శత్రు విమానాల సామర్థ్యాలను అడ్డుకునే సామర్థ్యం కూడా ఈ యుద్ధ విమానాలకు అందించబడి ఉందని అధికారులు తెలిపారు. మరో పైలట్, స్క్వాడ్రన్ లీడర్ శివం రాణా మాట్లాడుతూ.. అప్‌గ్రేడ్ చేసిన విమానం రాత్రిపూట విజన్ గాగుల్స్‌తో సాయంత్రం పని చేయగలదని, దాని వైమానిక ఇంధనం నింపే సామర్థ్యం కారణంగా మరింత విస్తరించిన భూభాగాన్ని కలిగి ఉందని చెప్పారు. "మేము ఎయిర్-టు-గ్రౌండ్ ఆయుధాలను కూడా చేర్చాము, ఇది ఇంతకు ముందు లేదు. ఈ విమానం అతిపెద్ద సామర్థ్యం పైలట్‌లు, ఈ విమానాలలో సేవలందించడానికి భారత వైమానిక దళం ఎంపిక చేసింది," అని వివరించారు. మిగ్29 జనవరిలో శ్రీనగర్ వైమానిక స్థావరానికి తరలించారు. లడఖ్ ప్రాంతంతో పాటు కాశ్మీర్ లోయలో విస్తృతంగా ప్రయాణించాయి. చైనా ఏదైనా వైమానిక ఉల్లంఘన ప్రయత్నాల సందర్భంలో సమాధానం చెప్పే వాటిలో ఇవి ముందు వరుసలో ఉండనున్నాయి.

PRINTED & PUBLISHED BY EDUPUGANTI NAGESHWARA RAO, On Behalf of VISALAANDHARA VIGANANA SAMITI, PRINTED AT AMODA PUBLICATIONS PVT. LTD, AMODA PRESS, Andhra Jyothi Buildings, S.No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, KURNOOL, ANDHRA PRADESH, PUBLISHED AT VISALAANDHRA VIGNANA SAMITI, C.R.BHAVAN, SAPTAGIRINAGAR, KURNOOL, ANDHRA PRADESH. EDITOR : R.V. RAMARAO. RNI NO:APTEL/2013/54446. Postal: Regd. No.VJA: VJ/042/2021-23, Phones : 08518-255522,255555, Fax No. 277721, E-Mail : visknl@ yahoo.com